488) కన్నడగౌళ

ప॥ ఎవ్వరి నేమనగల నెంతబలువుడ నేను । నవ్వుచు నీవే యిక నన్ను మన్నించవయ్యా ॥

****************************************************************************************



****************************************************************************************

చ॥ కామక్రోధములకు కాణాచికాపను । ఆమనియింద్రియముల కడిబంటను ।
దీమసపుటాసలకు తీరని లగ్గస్థుడను । యీ మరుగువాడ నిన్ను నెట్టు గొలిచేనయ్యా ॥

చ॥ పాయనిసంసారానకు బడివేనివాడను । కాయపుభోగాల వూడిగపువాడను ।
పాయపుమదములకు పంగెమైనవాడను । యీయెడ నీవాడ నని యెట్టు గొలిచేనయ్యా ॥

చ॥ సరి గర్మములకెల్ల చనవరిబొడుకను । పొరలేజన్మములయుప్పులవాడను ।
అరయ శ్రీవేంకటేశ అంతలో నన్నేలితివి । యిరవై ఇట్టుండకున్న నెట్టు గొలిచేనయ్యా ॥